# బికొంపల్లిలో ఘనంగా 'కోలర్స్ హెల్త్‌కేర్' నూతన శాఖ ప్రారంభం

బిబరువు తగ్గింపు, చర్మం--జుట్టు సంరక్షణకు ప్రపంచస్థాయి పరిష్కారాలు
బిప్రత్యేక అతిథిగా సినీ నటి నిధి అగర్వాల్

తెలుగు జ్యోతి హైదరాబాద్, ఆగస్టు 28

ఆరోగ్యం, వెల్‌నెస్ రంగంలో రెండు దశాబ్దాలకు పైగా విశ్వసనీయ సేవలు అందిస్తున్న కోలర్స్ హెల్త్‌కేర్ తమ నూతన శాఖను కొంపల్లిలో శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. 'కోలర్స్ 2.0' పేరుతో ఏర్పాటు చేసిన ఈ నూతన కేంద్రం ద్వారా బరువు తగ్గింపు, చర్మం, జుట్టు సంరక్షణకు ఆధునిక సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు.నూతన శాఖ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ ప్రత్యేక అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.సమగ్ర ఆరోగ్య సంరక్షణపై దృష్టి2004 నుంచి ఆరోగ్య సంరక్షణ రంగంలో సేవలందిస్తున్న కోలర్స్ హెల్త్‌కేర్, బరువు నిర్వహణతో పాటు చర్మం, జుట్టు సంరక్షణకు ప్రత్యేక పరిష్కారాలను అందిస్తోంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి, అవసరాలను పరిగణనలోకి తీసుకుని తగిన




మార్గదర్శకత్వం అందించడంపై సంస్థ దృష్టి సారిస్తోంది.బరువు తగ్గింపు ప్రక్రియలో కేవలం తాత్కాలిక ఫలితాలకే పరిమితం కాకుండా, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, చురుకైన జీవక్రియ, ఆరోగ్యకరమైన బాడీ మాస్ ఇండెక్స్ (BMI) సాధనతో పాటు దీర్ఘకాలిక జీవనశైలిలో మార్పులు తీసుకురావడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు.శాస్త్రీయ విధానంలో బరువు నిర్వహణబరువు నిర్వహణలో సరైన రోగ నిర్ధారణ కీలకమని కోలర్స్ హెల్త్‌కేర్ ప్రతినిధులు పేర్కొన్నారు. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను అంచనా వేసిన అనంతరం సమర్థవంతమైన బరువు నిర్వహణ పరిష్కారాలను సూచించే విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు.

ఆరోగ్యకరమైన బరువు అనేది ప్రతి ఒక్కరికీ ఒకే విధంగా ఉండదని, వ్యక్తిగత శరీర నిర్మాణం, జీవనశైలికి అనుగుణంగా ఆరోగ్యకరమైన లక్ష్యాలను నిర్ధారించుకోవ దం అవసరమని వివరించారు.చర్మం, జుట్టు సంరక్షణకు ప్రత్యేక సేవలుబరువు తగ్గింపు సేవలతో పాటు చర్మం, జుట్టు సంరక్షణకు సంబంధించిన వివిధ సేవలను కూడా కొంపల్లి శాఖలో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆధునిక జీవనశైలి కారణంగా పెరుగుతున్న చర్మం, జుట్టు సంబంధిత సమస్యలకు తగిన పరిష్కారాలను అందించేందుకు నిపుణుల మార్గదర్శకత్వంతో సేవలు అందిస్తున్నట్లు సంస్థ తెలిపింది.కొంపల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధునిక వెల్‌నెస్, బరువు నిర్వహణ, చర్మం--జుట్టు సంరక్షణ సేవలను మరింత చేరువ చేయడమే నూతన శాఖ ఏర్పాటు ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోలర్స్ హెల్త్‌కేర్ ప్రతినిధులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, అభిమానులు, వినియోగదారులు పాల్గొని నూతన శాఖకు శుభాకాంక్షలు తెలిపారు.

## పట్నం వారి నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు.







సోదరాబి సోదరి మనుల ఆత్మీయ అనుబంధానికి ప్రత్యేకగా రక్షాబంధన్.
ఫసల్వాది ఉపసర్పంచ్, పిఎంకె వైస్ చైర్మన్ పట్నం రవితేజ.
ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ,(పిఎంకె) చైర్మన్ పట్నం మాణిక్యం.
ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన పట్నం మాణిక్యం.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 28 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి మండలంలోని, ఫసల్వాడిలో రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్నం మాణిక్యం, పట్నం శ్రీశైలం, పట్నం రవితేజ, సోదరీమణులు సోదరులకు రాఖీ కట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం సతీమణి పట్నం నిర్మలాదేవి, పట్నం శ్రీశైలం సతీమణి పట్నం సుగుణ, పట్నం రవితేజ సోదరీమణి పట్నం రాణి దేవి , పాల్గొన్నారు. వారి వారి సోదరులకు వారి సోదరీమణులు రాఖీలు కట్టే శు భాకాంక్షలు తెలియజేసినారు. రాఖీ పండుగ అన్నా బిచెల్లెళ్లకు, అక్క తమ్ముళ్ల మధ్య, ప్రేమానురాగాలు, ఆప్యాయత , నమ్మకానికి ప్రత్యేకగా నిలుస్తుంది అని అన్నారు. ప్రతి కుటుంబం, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.పట్నం మాణిక్యం ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్నం రవితేజ సోదరిమణి రాణీదేవి సోదరుడు పట్నం రవితేజకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్నం మాణిక్యం, కు మరియు పట్నం శ్రీశైలం కు వారి సోదరీమణులైన, ఎస్ పద్మ, లక్ష్మి, శశికళ, విమలక్క, లు వారి సోదరులకు రాఖీ కట్టి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోపులారం G నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించారు.







తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 28 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో గోపులారం గ్రామానికి చెందిన జి నర్సింహారెడ్డి , చర్ల గోపులారం మాజీ సర్పంచ్ , రిటైర్డ్ గ్రామ రెవెన్యూ ఆఫీసర్ పుట్టినరోజు సందర్భంగా, సంగారెడ్డి పట్టణంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ,సత్కరించి, స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మహిపాల్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు, జి వెంకటేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్, శ్రీమతి జయంతి మాల, శ్రీమతి సుగంధ లక్ష్మి, వారి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మైపాల్ రెడ్డి మాట్లాడుతూ, జి నరసింహారెడ్డి కి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు భగవంతుడు కలగజేయాలని కోరినారు.
భగవంతుడి కృప, ఆశీస్సులు, దీవెనలు ,వీరిపైన వీరి కుటుంబ సభ్యుల పైన ఎల్లకాలం తోడై ఉండాలని వారు కోరినారు.

## సర్ హియరింగ్ లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావూరు మల్లేశ్వరరావు.



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 28

నిజాంపేట సర్కిల్ 275 వ డివిజన్ బండారి లేఔట్ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సర్ పై ఓటర్లకు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావూరు మల్లేశ్వరరావు..

## రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరునికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 28, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి పట్టణంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి వారి సోదరులైన వెంకట నరసింహులు నివాసానికి వెళ్లి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులు సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేయడం మన సాంప్రదాయమన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## బిజెపి ప్రగతి నగర్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తూమాటి శంకర్రావు తో ఆత్మీయ సమ్మేళనం,



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 28

నిజాంపేట సర్కిల్ 276 డివిజన్ ప్రగతి నగర్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా తూమాటి శంకర్రావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పరిచయ వేదిక కార్యక్రమం ప్రగతి నగర్ ఎన్టీఆర్ పార్కులో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు వారిని శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్క్ వాకర్స్‌తో నిర్వహించిన సమావేశంలో పార్క్ అభివృద్ధి, పరిశుభ్రత, వాకర్స్‌కు అవసరమైన సౌకర్యాలు తదితర ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగింది. ఈ సమస్యలను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ప్రగతి నగర్ బీజేపీ అధ్యక్షులు నరేంద్ర చౌదరి దృష్టికి తీసుకెళ్లి, కమిటీ సమావేశంలో చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ, ప్రగతి నగర్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు నర్సింహాచారి, రవికిశోర్, పట్నాల వెంకటరాజు, శ్రీకాంతాచారి, లక్ష్మీపతిచారి, తూమాటి శ్రీనివాస్, మాస్టర్ వెంకటేశ్వర్లు, జోష్ణ, తూమాటి భవాని, అశోక్, సుబ్రహ్మణ్యం, జి. పద్మజ, వి. ఉషా జ్యోతి, వి. పరమేశ్,బీజేపీ కార్యకర్తలు, ఎన్టీఆర్ పార్క్ వాకర్స్, అనగాని అభిమాన సంఘం సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాఖీ కట్టిన కార్మిక మహిళలు.. కేసీఆర్ పాలనను గుర్తుచేసిన హరీష్ రెడ్డి

**గోదావరిఖని :** రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు ఓల్డ్ అశోక్ మేస్త్రి అడ్డా టాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మిక మహిళలు హరీష్ రెడ్డి గారికి రాఖీలు కట్టి ఆశీర్వదించారు.హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలతో పేద కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు.

## గోపులారం వారి నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి పండుగ వేడుకలు.







తెలుగు జ్యోతి దినపత్రిక 28 ఆగస్టు సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో చర్ల గోపులారం గ్రామానికి చెందిన, జి నరసింహారెడ్డి గోప్లారం మాజీ సర్పంచ్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అధికారి, వారి సంగారెడ్డి నివాసంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా వారి సోదరిమణులు, జయంతి మాల, సుగంధ లక్ష్మి, వారి సోదరుడు జి నరసింహారెడ్డి కి రాఖీలు కట్టి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి వెంకటేశ్వర రెడ్డి బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్, మరియు జీ ,వనజలత రెడ్డి చర్ల గోపులారం మాజీ సర్పంచ్, జయంతి మాల, సుగంధ లక్ష్మి, మహిపాల్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయులు, మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని, కుటుంబ సభ్యులు, సోదరీమణుల సమక్షంలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు.

